ప్రజాశక్తి

బుధవారం 1 మే 2024 పేజీలు 8

విజయనగరం

పార్వతీపురం మన్యం

వామపక్షాలను గెలిపిస్తేనే...
ప్రభుత్వ రంగానికి రక్షణ

చలసాని శ్రీనివాసరావు, కె.విజయారావు

కురుపాంలో ప్రదర్శన నిర్వహిస్తున్న ఫోరం సభ్యులు విజయారావు, చలసాని, అజయ్‌శర్మ తదితరులు

పార్వతీపురం సమావేశంలో మాట్లాడుతున్న వద్దె శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి-కురుపాం/పార్వతీపురం రూరల్

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో వామ పక్షాలను గెలిపిస్తేనే ప్రభుత్వ రంగానికి రక్షణ ఉంటుందని భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ కె.విజయారావు, విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. నియోజకవర్గ కేంద్రమైన కురుపాంలోని రావాడ జంక్షన్ వద్ద మంగళవారం సాయంత్రం నిర్వహించిన సభలో ఇండియా వేదిక బలపరచిన కురుపాం నియోజకవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ, అరుకు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స అభ్యర్థుల గెలుపును కోరుతూ ప్రసంగించారు. అంబేద్కర్ సారథ్యంలో మేధావులంతా కలిసి రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందు పరిచారని, నేడు బిజెపి పాలనలో వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కోసం పోరాటం చేసే వారిని ఎన్ను కుంటారో, ప్రజలను మభ్యపెట్టి మోసగించే బిజెపి దాని పొత్తు తొత్తు పార్టీలను ఎన్నుకుంటారో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఇండియా వేదిక తరపున పోటీ చేస్తున్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డు ఐఎఎస్ బండ్ల శ్రీనివాసరావు, రిటైర్డు ప్రొఫెసర్ అప్పలనాయుడు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బారావమ్మ , సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొల్లి గంగు నాయుడు, కోలక అవినాష్, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు,

రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీలకే ఓటు వేయాలి

రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీలకే ఓటు వేయాలని భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ వడ్డె శోభనాద్రీశ్వరరావు అన్నారు. పార్వతీపురం విజయలక్ష్మి కళ్యాణ మండపంలో సిపిఎంతో పాటు వామపక్ష పార్టీల అద్వర్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ అధ్యక్షతన జరిగిన ప్రజా అవగాహన సమావేశంలో శోభనాద్రీశ్వరరావు మాట్లాడారు. గత పదేళ్ల బిజెపి పాలనలో దేశంలోని ఏ వర్గానికి చెందిన ప్రజల్లోనూ మార్పు రాలేదని అన్నారు. నీటిపారుదల రంగాలను విస్మరించి రైతులు పంటలు పండించే అవకాశంలేక, మద్దతు ధరలు లేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి దేశాన్ని దిగజార్చిన బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలోకి రాకుండా చేయాలని పిలుపునిచ్చారు. దేశాన్ని కార్పొరేట్ శక్తులు దోచుకోకుండా నివారించాలన్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీతో కూడిన (మిగతా..2లో)

అతివలే కీలకం

జిల్లాలో 7,92,038 మహిళా ఓటర్లు
యువ ఓటర్లు 64,125 మంది

ప్రజాశక్తి -విజయనగరం కోట

సార్వత్రిక ఎన్నికల్లో విజయనగరం జిల్లాలో మహిళల ఓట్లే కీలకంగా మారనున్నాయి. జిల్లాలో మొత్తం ఓటర్లు 15,62,921 మంది ఉన్నారు. వీరిలో అధికంగా మహిళా ఓటర్లు 7,92,038 మంది ఉండడంతో అభ్యర్థుల గెలుపులో వీరంతా కీలకంగా మారనున్నారు. మహిళలు ఎక్కువ శాతం ఏ పార్టీ వైపు మొగ్గ చూపుతారో ఆ పార్టీ విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి. జిల్లాలో మొత్తం ఓటర్లలో7,70,805 మంది పురుషులు, 7,92,038 మంది మహిళా ఓటర్లు, 78 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. రాజాం నియోజకవర్గంలో మొత్తంగా 2,27,503 మంది, బొబ్బిలిలో 2,31,232, చీపురుపల్లిలో 2,05,484, గజపతినగరంలో 2,05,471, నెల్లిమర్లలో 2,13,551, విజయనగరంలో 2,57,205, శృంగవరపు కోటలో 2,22,475 మంది ఓటర్లు ఉన్నారు. అత్యధిక ఓటర్లు విజయనగరం నియోజక వర్గంలో, అత్యల్పంగా గజపతినగరంలో ఉన్నారు. జిల్లాలో 80ఏళ్ల పైబడిన ఓటర్లు 19,926 మంది ఉన్నారు.

జిల్లాలోని రాజాం నియోజకవర్గం మినహా అన్ని నియోజకవర్గాల్లోనూ మహిళా ఓటర్లే ఎక్కువ శాతం ఉన్నారు. రాజాం నియోజకవర్గంలో పురుషులు 1,14,494 మంది ఉంటే మహిళలు 1,12,990 మంది ఉన్నారు. బొబ్బిలి నియోజకవర్గం లో 114216 పురుషులు ఉంటే మహిళా ఓటర్లు 1,17,006 మంది ఉన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో 1,02,627 మంది పురుషులు ఉంటే 1,02,847మంది మహిళా ఓటర్లు ఉన్నారు. గజపతినగరం నియోజకవర్గంలో పురుషులు 1,00,799 మంది ఉంటే మహిళా ఓటర్లు 1,04,667 మంది ఉన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో పురుషులు 1,05,613 మంది ఉన్నారు. విజయనగరం నియోజకవర్గంలో పురుష ఓటర్లు 1,24,829 మంది ఉంటే మహిళా ఓటర్లు 1,32,347 మంది ఉన్నారు. శృంగవరపుకోట నియోజకవర్గంలో పురుష ఓటర్లు 108227మంది, మహిళా ఓటర్లు 114246 మంది ఉన్నారు.

ప్రధానంగా మహిళలు ధరల భారాలు, సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని ఓట్లు వేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ మేనిఫెస్టోలో మహిళలకే పెద్దపీట వేశాయి. ఈనేపథ్యంలో ఏ పార్టీకి (మిగతా..2లో)

వంచించే పార్టీలను ఓడించండి

మాట్లాడుతున్న పత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు

- వామపక్షాలు, స్వతంత్ర అభ్యర్థుల గెలుపుతోనే ప్రజాస్వామ్యం
- ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయని బిజెపిని, అందుకోసం పోరాడుతామంటూ మోసం చేసిన వైసిపి, టిడిపిలను ఓడించాలని, అందుకోసం నికరంగా పోరాడిన వామపక్షాలు, స్వతంత్ర్య అభ్యర్థులను గెలిపించాలని ఎపి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు కోరారు. తద్వారా ప్రజాసమస్యల పరిష్కారం కావడంతోపాటు ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమౌతుందన్నారు. లేదంటే నేటిపాలకులు దేశ సంపద లూటీ చేయడంతో పాటు రాజ్యాంగానికి తూట్లుపొడుస్తారని అన్నారు. స్థానిక గురజాడ పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం వల్ల మన రాష్ట్ర అభివృద్ధి కుంటుబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు ఎన్నికల్లో గెలిపిస్తే వీటిపై పోరాడుతామన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగానీ, గత ఎన్నికల్లో ఓట్ల కోసం బిజెపితో తెగతెంపులు చేసుకున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు గానీ, ప్రత్యేక ప్యాకేజీని పాచిపోయిన లడ్డూతో పోల్చిన పవన్ కల్యాణ్‌గానీ ప్రస్తుతం ప్రత్యేక హోదా, విభజన హామీల కోసం ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. వెనుకబడి ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు కేంద్రం ఇప్పటి వరకు పావలా కూడా ఇవ్వలేదని విమర్శించారు. తెలుగు జాతి గర్వించదగ్గ విశాఖ స్టీల్‌ప్లాంట్ సహా ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి విక్రయిస్తుంటే, రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు నోరు మెదపక పోవడం సిగ్గుచేటన్నారు. ప్రత్యే రాయితీలు లేకపోవడం వల్ల మన రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదన్నారు. జగన్, చంద్రబాబు, పవన్ పరస్పరం విమర్శించు కోవడం వల్ల జనాల దృష్టి మళ్లించడం తప్ప (మిగతా..2లో)

ప్రపంచ కార్మికులారా ఏకంకండి..
పోరాడితే పోయేదేమీ లేదు.బానిస సంకేళ్ళు తప్ప.
కార్మిక హక్కులను సాధించుకుందాం.
ఉద్యోగ, ఉపాధ్యాయ, శ్రమజీవులకు, కార్మిక సోదరి, సోదరీమణులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా
మేడే శుభాకాంక్షలు
అంగన్‌వాడీ వర్కర్స్ &
హెల్పర్స్ యూనియన్
కొమరాడ సెక్టార్స్ లీడర్స్
ఐసిడిఎస్ - పార్వతీపురం

కీలకం కానున్న కొత్త ఓటర్లు

ప్రజాశక్తి - పాలకొండ

నియోజకవర్గ పరిధిలో ఈసారి కొత్తగా ఓటర్లు నమోదు చేసుకున్న వారి పరిధి పెరిగింది. నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో 1,94,220 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళా ఓటర్లు 99,651 మంది, పురుషులు94,554 మంది ఉన్నారు. అలానే ట్రాన్సజెండర్లు 15 మంది ఉన్నారు. అయితే ఈ సారి గత ఎన్నికలతో పోలిస్తే 12వేల మంది ఓటర్లు పెరిగారు. అందులో 8వేల మంది యువత ఉన్నారు. ఈ ఓటర్ల తీర్పు ఈసారి కీలకంగా మారనున్నట్లు రాజకీయ విశ్లేషకుల అంచనా. కొత్త ఓటర్ల తీర్పు ఈ ఎన్నికల్లో కీలకం కానుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

శర్మను అభినందిస్తున్న ఎస్‌పి విక్రాంత్ పాటిల్

శర్మ సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి పార్వతీపురంరూరల్

పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వర్తించి, ఎన్నో సమస్యలను ఎదురొడ్డి, కష్ట నష్టాలు కోర్చి ఆరోగ్యంగా, ఆనందంగా ఉద్యో విరమణ చెందడం అదృష్టమని ఎస్పీ విక్రాంత్ పాటిలల్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ శాఖలో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చెందిన వి.వి.ఎస్.ఆర్.శర్మ ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డా., ఓ.దిలీప్ కిరణ్ తో కలిసి ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడి దుస్సాలువా తో సత్కరించి, జ్ఞాపికను అందజేసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి : కోలగట్ల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి అంటూ వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి కోరారు. మంగళవారం నగరంలోని 48,49 డివిజన్లో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. మరోసారి తనకు అవకాశం ఇస్తే సమస్యలు లేని గాజులరేగగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చులయా యాదవ్, స్థానిక కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, మన్యాల కష్ణ, కనుగుల రాజా, పిఎసిఎస్ అధ్యక్షుడు జమ్ము మధుసూదన్ రావు, పట్టణ వైసిపి ప్రధాన కార్యదర్శి జామాన శ్రీనివాసరావు, పత్తిగిల్లి రమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నగరంలోని 20,38వ డివిజన్ల తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన పలువురు వైసిపి తీర్థం తీసుకున్నారు. కోలగట్ల వీరభద్రస్వామి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ కోలగట్లకండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు.

నేడు భామిని మండల సమావేశం

ప్రజాశక్తి - భామిని

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి తోట శాంతికుమారి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కొవ్వాడ కిషోర్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని తెలిపారు.

తాగునీటి సమస్య నివారణకు చర్యలు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

వేసవిని దృష్టిలో ఉంచుకుని పంచాయతీలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచి బొత్తాడ గౌరీశంకర్రావు అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వీధిలో ఉన్న బోర్లకు మరమ్మతులు చేపట్టారు. పంచాయతీ పరిధిలో పాడైన బోర్లను గుర్తించి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టి ప్రజలకు తాగునీరు నిరంతరం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పలు వీధిల్లో దీపాలు ఆర్పకుండా నిర్లక్ష్యంగా ఉంచుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. వీధిలో ఉన్న మరుగునీటి కాలువల్లో ప్లాస్టిక్, చిత్తు కాగితాలు వేయడంతో నీరు నిల్వ ఉండిపోతుందని, దీంతో ప్రజలు అనారోగ్య బారిన పడే అవకాశం ఉందని అన్నారు.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్న నాడే ఆరోగ్యాన్ని కాపాడుకోగలమన్నారు.

సన్మాన సభలో మాట్లాడుతున్న క్వాలిటీ కంట్రోల్ ఇఇ

ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించడం గుప్తా గొప్పతనం

ప్రజాశక్తి- విజయనగరం

ఎంతటి కష్టమైన పని చేసినా తన ముఖంలో ఎటువంటి ఒత్తిడీ కనబడకుండా చిరునవ్వుతో ఉద్యోగ బాధ్యతులు నిర్వహిం చడం గుప్తా గొప్పతనమని జెడ్‌పి సిఇఒ శ్రీధర్ రాజా అన్నారు. పంచాయతీ రాజ్ ఎస్ఇగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన గుప్తా విరమణ సభ మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. సభకు ముఖ్య వక్తలుగా పాల్గొన్న జెడ్‌పి సిఇఒ శ్రీధర్ రాజా, విశాఖ జిల్లా పిఆర్ ఎస్ఇ రవీంద్ర, విశ్రాంతి పిఆర్ ఎస్ఇ కెఎమ్‌వి ప్రసాద్‌లు గుప్తా సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శంగా పనిచేసిన ఆయన సేవలను తర్వాత తరం ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. మన్యం జిల్లా ఇంజినీరింగ్ అధికారి కృష్ణాజీ, ఎమ్‌విఎన్ వెంకటరావు, దివాకర్ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో కుటుంబానికి కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చేవారని, అన్నిటికి మించి ఆయన చాలా మంచివాడని కొనియాడారు. ఈఈ కెజీజె నాయడు, డిఈఈలు, ఎఇఇలు, కుటుంబ సభ్యులు, విశ్రాంతి ఉద్యోగలు, గుప్తాతో ఉన్న అనుభవాలను నెమరువేసుకున్నారు. అనంతరం గుప్తాను ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా గుప్తా మాట్లాడుతూ తాను ఉద్యోగ జీవితం సాఫిగా పూర్తి చేయాడానికి సహకరించిన పై అధికారులు, సహచర ఉద్యోగులు, ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, గుప్తా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు స్లిప్పులు పంపిణీ

ప్రజాశక్తి - గరుగుబిల్లి

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన స్లిప్పులను పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు మండలంలోని గొట్టివలస సచివాలయం పరిధిలోని గొట్టివలస, మరుపెంట, సాంబన్న వలస, గొల్లవానివలస, తులసిరామి నాయుడువలస, గ్రామాల్లో బిఎల్వోలు ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేశారు.

వంచించిన ఎన్‌డిఎ, వైసిపి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆడిన పదేళ్ల తోలుబొమ్మలాటలకు, నయవంచనకు ప్రస్తుత ఎన్నికల్లో జనం తగిన గుణపాఠం నేర్పుతారని అన్నారు. ఆంధ్ర మేథావుల ఫోరం అధ్యక్షులు ప్రొఫెసర్ జి.అప్పలనాయుడు, , ఫోరం ఫర్ బెటర్ విజయనగరం అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశాభివృద్ధికి అత్యంత కీలకమైన విద్య, వైద్యం తదితర రంగాలను ప్రైవేటీకరించిన పాలకులు కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. శ్రామిక వికాస్ సంఘటన్ నాయకులు బి.యజ్ఞనారాయణ మాట్లాడుతూ మన దేశం పూర్వం ఈస్టిండియా కంపెనీ నుంచి విముక్తి పొందితే దేశంలో మోడీ అధికారంలోకి వచ్చాక వెస్ట్ ఇండియాకి విక్రయిస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి నాయకులు బుల్లిరాజు పాల్గొని మాట్లాడారు.

మహిళా ఓట్లే కీలకం

(మొదటిపేజీ తరువాయి)

ఓటు వేస్తారో వేచి చూడాలి.

యువత ఓటు ఎటువైపో?

ఎన్నికల్లో యువత కూడా ప్రభావం చూపనున్నారు. జిల్లా వ్యాప్తంగా 18 ఏళ్ల నుంచి 29 సంవత్సరంలోపు వారు 64,125 మంది ఉన్నారు. 18 నుంచి 19 ఏళ్ల మధ్య 39, 612 మంది ఉన్నారు. వీరంతా కొత్తగా ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవం, కేంద్రంలోని బిజెపి గాని, రాష్ట్రంలోని వైసిపి గాని ఏటా ఉద్యోగాలు భర్తీ చేస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చి యువతకు వెన్నుపోటు పొడిచాయి. వైసిపి ప్రభుత్వం గత ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. అంతకుముందు టిడిపి ప్రభుత్వం సైతం యువతకు చేసిందేమీ లేదు. ఈనేపథ్యంలో యువత ఎటువంటి మొగ్గు చూపుతారో వేచి చూడాలి.

29 నుంచి 49ఏళ్లలోపు ఓటర్లు 6,69,322 మంది ఉన్నారు. వీరి ఓట్లు పెరిగిన ధరలపై ప్రభావం చూపనున్నాయి.

హుస్సేన్‌పురంలో జనసేన ప్రచారం

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని హుస్సేన్ పురంలో మంగళవారం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణ ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి మీ అమూల్యమైన ఓటు తనకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని వైసిపికి చెందిన శ్రేణులు పార్టీ సిద్ధాంతాలు నచ్చకపోవడంతో పార్టీని వీడి జనసేన పార్టీలోకి చేరారు. వీరికి జయకృష్ణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్, గర్భాన సత్తిబాబు, కె.జగన్నాథం, కె.తాతబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేనలో భారీ చేరికలు

భామిని : మండలంలోని బాలేరు, భామిని, బొడ్డగూడ, మణిగ పంచాయతీ పరిధిలో వివిధ పార్టీలకు చెందిన 135 కుటుంబాలు జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో జనసేనలో చేరారు. వైసిపి అసమ్మతి నేతలు బొడ్డగూడ సర్పంచ్ బిడ్డికి మార్తా, భామిని మాజీ సర్పంచ్ పొట్నూరు నాగేశ్వరరావు, భామిని ఎంపిటిసి బిడ్డికి తులసి,

పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న జనసేన అభ్యర్థి జయకృష్ణ

నులక జోడు మాజీ సర్పంచ్ కోలక అవినాస్, నాయకులు బిడ్డికి అనంతరావు, జయరాజు, బిడ్డికి పొట్టేష్, కాంతారావు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి గాజు గ్లాస్ గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బి. రవినాయుడు, జనసేన నియోజకవర్గం సమన్వయ కర్త నిమ్మక నిబ్రం, టిడిపి ప్రధాన కార్యదర్శి ఎం. జగదీశ్వరావు, జనసేన మండలి అధ్యక్షులు రుంకు, కిరణ్, టిడిపి నాయకులు బిడ్డికి ప్రసాద్ రావు, సర్పంచ్ లోపింటి రాజేష్, కొల్ల మధు, బిడ్డికి ప్రభాకర్, బిడ్డికి విష్ణు, నిమ్మల మురళి, ఆనందరావు తదితరలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

శ్రీ వాసవీ ఆర్యవైశ్య సేవాసంఘం కంటోన్మెంట్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బి జంక్షన్ బస్టాప్ వద్ద చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ముమ్మిడిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ వేసవితాపం ఎక్కువగా ఉన్నందు వల్ల ప్రతిఒక్కరు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. 2024-25 అధ్యక్షుడు తవ్వా మోహనరావు మాట్లాడుతూ బాటసారులు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇంటినుండి బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమం లో కార్యదర్శి డిమ్సు రాజు, కోశాధికారి త్రినాధ్, కొల్లా సాయిరాజు, తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాలను గెలిపిస్తేనే ప్రభుత్వ రంగానికి రక్షణ

(మొదటిపేజీ తరువాయి)

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించి, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కదలిరావాలని కోరారు.

ప్రశ్నించే గొంతులను చట్టసభలకు పంపాలి

భారత రాజ్యాంగ పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కె.విజయారావు మాట్లాడుతూ పశ్నించే గొంతులను చట్టసభలకు పంపాలన్నారు. చట్టసభలలో పాలకపక్షాలను ప్రశ్నించే బలమైన గొంతులు లేకపోవడం వలన, మెజారిటీ బలం చూసుకుని ప్రభుత్వాలు నిరంంకుశంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. విద్యా, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి కల్పనలో దాదాపు 80శాతం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం వలన దేశం వందేళ్లు వెనుకకు వెళ్లిపోయే ప్రమాదంలో పడిందని ఆవేదన చెందారు.

దేశానికే ప్రమాదం

బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలోని అన్ని వర్గాల ప్రజలపై దాడులు చేస్తున్నదని రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఝాన్సీ అన్నారు. ఇబ్బడిముబ్బడిగా ధరలను పెంచి, జిఎస్‌టి వసూలు చేసుకోవడమే లక్ష్యంగా దోపిడి విధానాలను కొనసాగిస్తోందన్నారు. ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోకపోతే, ఉన్న కాస్త స్వాతంత్ర్యం కూడా ప్రజలు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.

ధనికులకు సబ్సీడీలు, పేదలకు పన్నుల భారం

పేదల డబ్బులు, పెద్దలకు దోచిపెట్టే పాలనకు ముగింపు పలకకపోతే, దేశంలోని ప్రజలు తమకు తెలియకుండానే ఆర్థికంగా దిగజారిపోయే స్థితికి చేరుకుంటారని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బండ్ల శ్రీనివాసరావు అన్నారు. రైతులకు మేలు కలిగించే స్వాయినాధన్ కమిటీ సిఫార్సులు అమలు చేయకపోగా, రైతు ఉద్యమంపై కిరాతకంగా వ్యవహరించి, స్వామినాధన్, చౌదరి చరణ్‌సింగ్‌లకు భారత రత్నలు ఇవ్వడం రైతులను మభ్యపెట్టి ఓట్లు దండుకునే వ్యవహారం, దీన్ని ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించడం ద్వారా అడ్డుకోవాలని అన్నారు.

పదేళ్ల బిజెపి పాలనలో మహిళలపై అంతులేని అత్యాచారాలు

బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్లలో దేశంలో మహిళలపై అంతులేని అత్యాచారాలు పెరిగిపోయాయని బారత్ బచావో నాయకురాలు జి.సీతామహాలక్ష్మి అన్నారు. అందుకు నమోదైన 4లక్షల అత్యాచారాల కేసులే నిదర్శనమన్నారు. అందులో 32వేల కేసులు కేవలం మానభంగాలకు సంబంధించి ఉండడం దేశంలో నాయకులు తల దించుకోవాల్సిన విషయమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే బిజెపిని అధికారంలోనుండి తప్పక తొలగించాల్సిందనని అన్నారు. అనంతరం మక్కువ మండలం దుగ్గేరులో సభ జరిగింది.

సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు మర్రాపుసూర్యనారాయణ, ఆప్ మహిళారాష్ట్ర నాయకులు డాక్టర్ శీతల్, సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి, సిపిఐ నాయలు కూరంగి మన్మధరావు, రైతుకూలీ సంఘం నాయకులు డి.వర్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డివేణు, సిఐటియు నాయకులు విఇందిర తదితరులు పాల్గొన్నారు.

పింఛనుదారులకు అండగా నిలవండి : కోలగట్ల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

వైసిపి నాయకులు, కార్యకర్తలు, మాజీ వాలంటీర్లు పింఛందారులకు అండగా నిలవాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన స్వగహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. లబ్ధిదారులు బ్యాంకులు, ఎటిఎంల చుట్టూ తిరగకుండా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించి సంబంధిత నగదును వారికి అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారమే పరమావధిగా ప్రతిపక్ష నేత చంద్రబాబు వ్యవస్థలను అస్తవ్యస్తం చేస్తున్నారని దుయ్యబట్టారు. వాలంటీర్ వ్యవస్థపై అక్కసు వెళ్లగక్కిన చంద్రబాబు అదే వాలంటీర్లకు తాను అధికారంలోకి వస్తే పదివేల రూపాయల గౌరవ వేతనం ఇస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై దుష్ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. 2014 ఎన్నికలకు ముందు 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు తాజాగా 6 గ్యారంటీలు అంటూ ప్రజలను మరోసారి మోసగించే ప్రయత్నం చేస్తున్న విషయాన్ని ప్రజలంతా గుర్తించాలన్నారు. కేవలం ఎన్నికల్లో రాజకీయాలకు చంద్రబాబు ఇస్తున్న ప్రాధాన్యత అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదన్నద్దిదని ప్రశ్నించారు.అధికారం కోసం కూటమి పేరిట చంద్రబాబు చేసే కుట్ర రాజకీయాలను ప్రజలను ప్రజలు తీపి కొట్టాలని అన్నారు. సమావేశంలో వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, కార్పొరేటర్ గుజ్జల నారాయణరావు, జోనల్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మహిళ మృతిపై అనుమానాస్పద కేసు నమోదు

భోగాపురం :భోగాపురం పంచాయతీ అప్పన్నపేటకు చెందిన వనుం నర్సమ్మ (36) అనే మహిళ ఉరివేసుకొని మృతి చెందిన విషయం తెలిసిందే. దీనిపై అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పి. సూర్యకుమారి తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఆమె వెల్లడించారు. అప్పన్నపేట గ్రామానికి చెందిన వనుం నర్సమ్మ, సన్యాసిరావు దంపతుల మధ్య గత మంగళవారం రాత్రి వివాదం జరిగింది. అర్ధరాత్రి భర్త లేచి చూసేసరికి సన్యాసమ్మ ఉరివేసుకొని ఉండడంతో కిందకు దించి చూశారు. అప్పటికే ఆమె చనిపోయి ఉందని భర్త చెబుతున్నాడు. బుధవారం ఉదయం అంతక్రియలు చేసేందుకు సిద్ధమవుతుండగా ఆమె మృతిపై అనుమానం ఉన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో వెంటనే పోలీసులు అక్కడ చేరుకొని విచారించారు. ఆమె కుమార్తె సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువతిని మోసగించిన నిందితుడికి పదేళ్ల జైలు

భోగాపురం : ప్రేమ పేరుతో యువతిని మోసగించిన కేసులో భోగాపురం మండలం రావాడ గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి చెల్లుబోయిన నరేష్‌కు పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు చెప్పిందని సిఐ ఎ.రవికుమార్ తెలిపారు.అదే గ్రామానికి చెందిన దేవి అనే యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి, శారీరకంగా అనుభవించి చివరకు పెళ్లి చేసుకునేందుకు రాకరించడంతో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2020 మార్చిలో పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణలో నిందితుడిపై ఆరోపణలు రుజువు కావడంతో అదనపు జిల్లా జడ్జి పదేళ్లజైలు శిక్ష, రూ.30వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

యువతి అదృశ్యం

కురుపాం : మండలంలో జి.శివడ పంచాయతీ మడ్డుగూడ గ్రామానికి చెందిన మండంగి కావ్య (16) అనే యువతి అదృశ్యమైనట్లు నీలకంఠాపురం ఎస్ఐ ఎ. నీలకంఠరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి తండ్రి జగన్నాథం సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 25 నుంచి యువతి కనిపించడం లేదన్నారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎవరికైనా ఆమె ఆచూకి తెలిస్తే 6281897578 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

గజపతినగరం : అక్రమంగా మద్యం విక్రయం చేస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఇబి సిఐ కె.మన్మథరావు తెలిపారు. మంగళవారం తనిఖీలు నిర్వహిస్తుండగా కెంగువ గ్రామానికి చెందిన బూడి సన్యాసిరావు వద్ద 20, మామిడిపాక రాములు వద్ద 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. తనిఖీల్లో ఎస్ఐ ఆర్.రాజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, B.DHANA LAXMI (Old Name) resident of Babametta, Vizianagaram. In my daughter Boda **BHAVISHYA'S** date of birth certificate my name was wrongly mentioned as **B.DHANA LAXMI** (Old Name) but my correct name is **B.DHANA LAKSHMI** (Correct Name) from now onwards I am being called as **B.DHANA LAKSHMI** (Correct Name) for all practical purposes.

CHANGE OF NAME

I, **B.DHANA LAXMI** (Old Name) resident of Babametta, Vizianagaram. In my daughter **BODA KEERTHANA** date of birth certificate my name was wrongly mentioned as **B.DHANA LAXMI** (Old Name) but my correct name is **B.DHANA LAKSHMI** (Correct Name) from now onwards I am being called as **B.DHANA LAKSHMI** (Correct Name) for all practical purposes.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT S.KOTA
I.A. 442/2023 IN O.S.90/2015

Between:
Manthina Devi .....Plaintiff
And:
Manthina Venkata Ramana and others ....Defendants

To
1. Manthina Venkataramana @ Ramana S/o late Appaladasu, (R1)
2. Manthina Venkata laxmi D/o Satyarao, (R4)
3. Manthina Ganga D/o Satyarao (R5)
4. Bonda Satyarao S/o late Kannababu (R6)

R1, R4 to R6 are residents of Mamidipalli Village, S.Kota Mandal, Vizianagaram District.

Whereas the above named Plaintiff has instituted above Petition against you, you are hereby notices to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the Petition or who shall be accompanied by any person able to answer all such questions on **7th day of May, 2024 at 10-30 AM** to answer the claim in the Petition and at the day fixed for your appearance for final disposal of the Petition, you must be prepared and produce on that day all the witnesses upon whose evidence and all the documents upon which you intend to relied in support of your defense in the above Petition.

Take notices that in default of your appearance on that day; the above Petition will be heard and determined in your absence.

GALI ESWARARAO, Advocate,
Arigipalem Village, Sompuram Post,
L Kota S.O, Vizianagaram District.
Cell No.9440110309

మహారాజశ్రీ విజయనగరం సీనియరు సివిల్ జడ్జివారి కోర్టులో
IA 311/2023 : IA 166/2016 : OS 156/2011

Between:
Kondeti Satyavathi ......Petitioner
And :
Muchupalli Bhaskararao & Others ....Respondents

Notice to
R6 Muchupalli Purnima, D/o Late Bhaskararao, D.No.27-1-12, Kapu Street, Dasannapeta, Vizianagaram.

R7 Muchupalli Bhanukumari D/o Late Bhaskararao, D.No.27-1-12, Kapu Street, Dasannapeta, Vizianagaram.

పై నెంబరు పిటిషనులో మీకు అనేకసార్లు పై కోర్టువారి నుండి నోటీసులు పంపినా మీరు తీసుకోనందున సదరు పిటిషను మీకు నోటీసు నిమిత్తం **తే 10-05-2024దీ**కి వాయిదా ఉన్నది. సదరు నోటీసులో మీకు ఆక్షేపణలున్న ఎడల **తే 10-05-2024 ఉదయం 10-30గం॥**లకు పై కోర్టువారి ఎదుట హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు పిటిషను మీ పరోక్షమందు తీర్మాణించబడును.

J.Bheemasenarao
Advocate for Petitioner
Vizianagaram,
Cell No. 9441053628

మహారాజశ్రీ విజయనగరం సీనియరు సివిల్ జడ్జివారి కోర్టులో
IA 310/2023 : IA 166/2016 : OS 156/2011

Between:
Kondeti Satyavathi ......Petitioner
And :
Muchupalli Bhaskararao & Others ....Respondents

Notice to
R6 Muchupalli Purnima, D/o Late Bhaskararao, D.No.27-1-12, Kapu Street, Dasannapeta, Vizianagaram.

R7 Muchupalli Bhanukumari D/o Late Bhaskararao, D.No.27-1-12, Kapu Street, Dasannapeta, Vizianagaram.

పై నెంబరు పిటిషనులో మీకు అనేకసార్లు పై కోర్టువారి నుండి నోటీసులు పంపినా మీరు తీసుకోనందున సదరు పిటిషను మీకు నోటీసు నిమిత్తం **తే 10-05-2024దీ**కి వాయిదా ఉన్నది. సదరు పిటిషనులో మీకు ఆక్షేపణలున్న ఎడల **తే 10-05-2024 ఉదయం 10-30గం॥**లకు పై కోర్టువారి ఎదుట హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు పిటిషను మీ పరోక్షమందు తీర్మాణించబడును.

J.Bheemasenarao
Advocate for Petitioner
Vizianagaram,
Cell No. 9441053628

మహారాజశ్రీ విజయనగరం సీనియరు సివిల్ జడ్జివారి కోర్టులో
IA 309/2023 : IA 166/2016 : OS 156/2011

Between:
Kondeti Satyavathi ......Petitioner
And :
Muchupalli Bhaskararao & Others ....Respondents

Notice to
R6 Muchupalli Purnima, D/o Late Bhaskararao, D.No.27-1-12, Kapu Street, Dasannapeta, Vizianagaram.

R7 Muchupalli Bhanukumari D/o Late Bhaskararao, D.No.27-1-12, Kapu Street, Dasannapeta, Vizianagaram.

పై నెంబరు పిటిషనులో మీకు అనేకసార్లు పై కోర్టువారి నుండి నోటీసులు పంపినా మీరు తీసుకోనందున సదరు పిటిషను మీకు నోటీసు నిమిత్తం **తే 10-05-2024దీ**కి వాయిదా ఉన్నది. సదరు పిటిషనులో మీకు ఆక్షేపణలున్న ఎడల **తే 10-05-2024 ఉదయం 10-30గం॥**లకు పై కోర్టువారి ఎదుట హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు పిటిషను మీ పరోక్షమందు తీర్మాణించబడును.

J.Bheemasenarao
Advocate for Petitioner
Vizianagaram,
Cell No. 9441053628

FORMAT C-1
(for Candidate to Publish in Newspapers, TV)
DECLARATION ABOUT CRIMINAL CASES
(As per the Judgement Dated 25th September Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest & Ors. Vs. Union of India)

Name and address of Candidate : **APPALANARASA PACHIPENTA**
S/o.(Late) APPALASWAMY, Aged 41years, BONDAM Village, PANCHAYATH Post, ARAKUVALLEY Mandal, Pin code:531149 and Resident of GUDIVADA, PADERU Mandal, ALLURI SITHARAMRAJU Dist., Andhra Pradesh State 531024

Name of the Political Party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST) CPI(M)**
Name of Election : **PARLIAMENTARY CONSTITUENCY**
Name of Constituency : **01-ARAKU (ST)**

I APPALANARASA PACHIPENTA S/o.(Late) APPALASWAMY, Aged 41years, **BONDAM** village, **PANCHAYATH** and Post, **ARAKUVALLEY** Mandal, Pin code:531149 and Resident of **GUDIVADA**, **PADERU** Mandal, **ALLURI SITHARAMRAJU** Dist., Andhra Pradesh State 531024 a candidate for the above mentioned election, declare for public information the following details about my Criminal antecedents:

Sl. No	Pending Criminal Cases			Details about cases of Conviction for criminal offences	
	Name of Court	Case No and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Nameof Court & date (s) of order(s)	Description of offence(s) & punishment imposed
1.	**JFCM Court Paderu**	**FIR No. Cr. No.03/2022 of Pederu Police Station, and case no. 168/2022 of JFCM Court Pederu**	**U/s.186,269, 270,283,34, 341,353 IPC, 3-EDA,51(b) -DMA-2005 Participate In Dharna & Rally**	**Not Applicable**	**Not Applicable**
2.	**JFCM Court Paderu**	**FIR No. Cr. No.186/2021 of Pederu Police Station**	**U/s.143, 145,149, 186,341, 353 IPC, 3-EDA, 51(4)-DMA-2005 Participate In Dharna & Rally**	**Not Applicable**	**Not Applicable**
3.	**JFCM Court Paderu**	**FIR No. Cr. No.162/2021 of Pederu Police Station**	**U/s.188, 34. 341, 447 IPC 3 EDA,51(b)- DMA-2005 Participate In Dharna & Rally**	**Not Applicable**	**Not Applicable**

**In the case of election to Council of States mention the Election Concerned in place of Name of Constituency.*

APPALANARASA PACHIPENTA S/o.(Late) APPALASWAMY,
01-ARAKU (ST) PARLIAMENTARY CONSTITUENCY CANDIDATE

సూపర్ సిక్స్ పథకాలే శ్రీరామరక్ష

టిడిపి ఎమ్‌పి అభ్యర్థి కలిశెట్టి

మాట్లాడుతున్న టిడిపి ఎమ్‌పి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు

ప్రజాశక్తి-రామభద్రపురం, తెర్లాం

సూపర్ సిక్స్ పథకాలే టిడిపి గెలుపునకు శ్రీరామ రక్షని ఆ పార్టీ విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. బొబ్బిలి అసెంబ్లీ అభ్యర్థి బేబినాయనతో కలిసి రామభద్రపురం మండలం మిర్తివలస, తెర్లాం మండలంలోని లింగాపురం, అంట్లవార మోదుగువలస, చిన్నయ్యపేట గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అప్పలనాయుడు మాట్లాడుతూ ఊహించిన దానికంటే ఎక్కువగా ప్రచారాల్లో ప్రజలు అభిమానం చూపిస్తున్నారని, ఇదంతా పాలకపక్షం వైసిపిపై ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని తెలిపారు. సైకో జగన్ పాలనకు చరమగీతం పాడేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బేబినాయన మాట్లాడుతూ సుపరిపాలన టిడిపితోనే సాధ్యమని, సంపద సృష్టి చంద్రబాబుకే సాధ్యమని చెప్పారు. అంతకుముందు బేబినాయన గొల్లపేట, అప్పలరాజుపేట, ఎస్.సీతారాంపురం గ్రామాల్లో ప్రచారాలు చేపట్టారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, నాయకులు మడక తిరుపతినాయుడు, కర్రోతు తిరుపతిరావు, నర్సిపల్లి వెంకట్ నాయుడు, నర్సిపల్లి వెంకటేశ్వరరావు, యుగంధర్, శంకర్రావు, అమరాపు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ అన్నారు. మండలంలోని వెంకటరమణపేట గ్రామంలో టిడిపి ఎమ్‌పి అభ్యర్థి శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం గొంప కృష్ణ మాట్లాడుతూ టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. గ్రామంలో ప్రతి ఒక్కరినీ స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకొన్నారు. వీటన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, ఇందుకూరి సుధారాజు, జుత్తాడ రామసత్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ

వేపాడ : మండలంలోని కుంపల్లి, కెఆర్ పేట గ్రామాలలో టిడిపి మహిళా నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారికి, ఎమ్‌పి అభ్యర్థి ఎం. శ్రీభరత్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గం టిడిపి మహిళా అధ్యక్షులు గుమ్మడి భారతి, రాష్ట్ర టిడిపి ఎస్‌టి సభ్యులు, మాజీ ఎంపిపి దాసరి లక్ష్మి, టిడిపి మహిళా సంఘాల కమిటీ చైర్ పర్సన్ గొంప తులసి, కోళ్ల లలిత కుమారి చెల్లి ఉషా శ్రీ, జి సుధానాయుడు, కొంపల్లి, కెఆర్ పేట మహిళా సంఘాల కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థులు

ప్రచారం చేస్తున్న వైసిపి ఎమ్‌పి, ఎమ్మెల్యే అభ్యర్థులు ఝాన్సీలక్ష్మి, కడుబండి

ప్రజాశక్తి - కొత్తవలస

వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాలో అభివృద్ధి చేశామని మరోసారి తమను ఆశీర్వాదించాలని వైసిపి ఎమ్‌పి అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మీ, ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం వారు కొత్తవలస, డాబాలు, తుమ్మికాపల్లి ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పాలన అందించాం గనుకనే ఓట్ల అడిగే హక్కు తమకే ఉందన్నారు. ఎన్నికలప్పుడే కాకుండా సాధారణ రోజుల్లో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటు న్నామని గుర్తు చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అన్ని ప్రాంతాలను పర్యటించామని ఆ పరిస్థితుల్లో తెలుసుకున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించామని చెప్పారు. తమకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, జెడ్‌పిటిసి నెక్కల శ్రీదేవి, పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, వైసిపి మండల అధ్యక్షులు ఒబ్బిన నాయుడు, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, కొత్తవలస మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, మండలంలో సర్పంచులు, ఎంపిటిసిలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

బొద్దాంలో వైసిపి ఇంటింట ప్రచారం

వేపాడ : మండలంలోని బొద్దాం గ్రామంలో ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, వైసిపి మండల అధ్యక్షులు మమ్ములూరి జగన్నాథం మంగళవారం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా కడుబండి శ్రీనివాసరావును, ఎమ్‌పిగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్‌పర్సన్ మూకల కస్తూరి, దుల్లా మహేష్ కుమారి, ఎంపిటిసి పిల్ల లక్ష్మి, వేపాడ మండల సర్పంచుల సంఘం ప్రెసిడెంట్ నిరుద్యోగ వెంకట్రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముక్కాంలో తాగునీటి సమస్య పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే బడ్డుకొండ

ముక్కాంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

ప్రజాశక్తి - భోగాపురం

ముక్కాం గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని వైసిపి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ముక్కాంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మత్స్యకారుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. మత్స్యకారులు మరింత అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా తనను, ఎమ్‌పిగా చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. వైసిపి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేదలకు అండగా నిలిచారని అటువంటి నాయకుడిని మళ్లీ గెలిపించుకొని మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రెయ్యుడు, వైస్ ఎంపిపి రావాడ బాబు, పడాల శ్రీనివాసరావు, సుందర హరీస్, కర్రోతు వెంకటరమణ, పతివాడ రామకృష్ణ, భోగరాజు పాల్గొన్నారు.

డెంకాడ: మండలంలోని బొడ్డవలస గ్రామంలో ఎంపిపి బంటుపల్లి వెంకటవాసుదేవరావు, ఎమ్మెల్యే తనయుడు మణిదీప్‌నాయుడు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మరోసారి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడును, ఎమ్‌పి బెల్లా చంద్రశేఖర్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
విజయనగరం-మన్యం
బుధవారం
1 మే 2024

గీతకి ఎదురుగాలి

- బిజెపి ఎమ్‌పి అభ్యర్థిని వెంటాడుతున్న కుల వివాదం, కేసులు
- అరకు పార్లమెంటులో వైసిపికి ధీటుగా సిపిఎం



కొత్తపల్లి గీత
బిజెపి

ప్రజాశక్తి - సాలూరు

అరకు పార్లమెంట్ స్థానం పరిధిలో టిడిపి, జనసేన, బిజెపిల కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీతకు ఎదురుగాలి వీస్తోంది. ప్రజాదరణతో కాకుండా కేవలం ధనబలం, అధికారపార్టీ అండదండలతో నెట్టుకురావచ్చుననే అతి విశ్వాసంతో ఆమె బిజెపి ఎంపి అభ్యర్థిగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. మన్యం జిల్లాలో బిజెపికి పెద్దదిక్కు గా వున్న మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ కోర్ కమిటీ సభ్యులు నిమ్మక జయరాజ్ కూడా ఎంపీ సీటు ఆశించారు. నిమ్మక జయరాజ్ గత కొంతకాలంగా నకిలీ గిరిజన ధ్రువపత్రాలతో రాజకీయాల్లో చలామణీ అవుతున్న వారిపై పోరాటం చేస్తున్నారు. గతంలో మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు కుటుంబీకులపై ఆయన పోరాడి విజయం సాధించారు. ఇలాంటి పరిస్థితుల్లో తాజా ఎన్నికలకు సంబంధించి కూడా నకిలీ గిరిజన నాయకులకు అరకు ఎంపీ సీటు ఇవ్వొద్దని ఆయన వాదిస్తున్నారు. మాజీ ఎంపీ గీతను కూడా కుల వివాదం వెంటాడుతూనే ఉంది. ఆమె ఎస్టీ కాదని గిరిజన సంఘాలు పోరాడుతున్నాయి. గతంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ఆమె ఎస్టీ కాదని పేర్కొంటూ నివేదిక ఇచ్చారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కూడా విచారణ జరిపి ఆమె ఎస్టీ కాదని నిర్ధారణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల అమలుపై ఆమె హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుని ఎస్టీగా కొనసాగుతున్నారు. ఒకవైపు కులవివాదమే కాకుండా ఫోర్జరీ, బ్యాంక్ చీటింగ్ లాంటి కేసులు కూడా ఆమెను వెంటాడుతున్నాయి. ఈ కేసులన్నింటి నుంచి తనకు క్లియరెన్స్ లభించిందని ఆమె చెబుతున్నారు. ఇంతటి తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటున్న కొత్తపల్లి గీతకు ఎంపీ సీటు ఇవ్వొద్దని మొదటి నుంచి మాజీ ఎమ్మెల్యే జయరాజ్ వ్యతిరేకించారు. మన్యం జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు కూడా గీతకు ఎంపీ టికెట్ ఇవ్వొద్దని కోరుతూ బిజెపి పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. సొంత పార్టీ కి చెందిన నాయకులే ఆమె అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించినా బిజెపి అధిష్ఠానం ఆమె కే మద్దతు పలికింది. అరకు ఎంపీ సీటు విషయంలో కొత్తపల్లి గీత కి మద్దతుగా నిలిచిన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరిపై కూడా మాజీ ఎమ్మెల్యే జయరాజ్ విమర్శలు గుప్పించారు. పురంధరేశ్వరి పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత ఎపిలో బిజెపి భ్రష్టుపట్టిందని ఆయన విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ నేపథ్యంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనే నెపంతో నిమ్మక జయరాజ్‌పై బిజెపి అధిష్ఠానం సస్పెన్షన్ వేటు వేసింది. కొద్ది రోజుల క్రితం సాలూరు పట్టణానికి వచ్చిన మాజీ ఎంపీ కొత్తపల్లి గీత మాజీ ఎమ్మెల్యే జయరాజ్ వ్యాఖ్యలపై స్పందించారు. జయరాజ్‌పై బిజెపి అధిష్ఠానం సస్పెన్షన్ వేటు వేసిన తర్వాత ఆయన కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీతకు వ్యతిరేకంగా ప్రచారం మొదలు పెట్టారు. ఆమెను ఓడించడమే లక్ష్యంగా చేసుకుని జయరాజ్ చివరికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీకి సిద్ధమయ్యారు. బిజెపి మిత్ర పక్షాలైన టిడిపి,జనసేన నాయకుల్లో నూ ఆమె పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో టిడిపి జనసేన బిజెపి ల కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత మూడో స్థానం లో నైనా నిలబడతారా అన్నది ప్రశ్నార్థకంగా వుంది. అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల్లో కూడా ఆమెపట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. 2014 నుంచి 2019 వరకు ఆమె వైసిపి ఎంపీగా పని చేశారు. అప్పుడు కూడా ఆమె వైసిపిని వీడి అధికారంలో ఉన్న టిడిపి, బిజెపి లకు చేరువయ్యారు. ఎంపీగా ఆమె ఐదేళ్లలో నియోజకవర్గ సమస్యలపై పార్లమెంటులో గళమెత్తిన దాఖలాలు లేవు.

తనూజారాణి(వైసిపి)

అప్పలనర్స (సిపిఎం)

వైసిపి, సిపిఎం అభ్యర్థుల మధ్యే పోటీ

అరకు పార్లమెంటు నియోజకవర్గంలో వైసిపి, సిపిఎం అభ్యర్థుల మధ్య పోటీ వుండే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అరకు సిటింగ్ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కోడలు డాక్టర్ తనూజా రాణిని వైసిపి ఎంపీ అభ్యర్థిగా బరిలో దించింది. సిటింగ్ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ పై కూడా తీవ్రమైన ఆరోపణలు వున్నాయి. తనూజా రాణికి గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఇండియా వేదిక మద్దతుతో పోటీలో ఉన్న సిపిఎం అభ్యర్థి పాచిపెంట అప్పలనర్సకే వుంది. అప్పలనర్స సిపిఎం పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్త స్థాయి నుంచి ఎంపీ అభ్యర్థి వరకు ఎదిగారు. అరకు, పాడేరు ప్రాంతంలో అనేక గిరిజన ఉద్యమాల్లో పాల్గొన్నారు. జీవో నెంబర్ 3 రద్దు, బోయ వాల్మీకి లను ఎస్టీల్లో చేర్చడం, బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాటాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించారు. ఉన్నత విద్యావంతుడు, పోరాట పటిమ కలిగిన యువ నాయకుడు అప్పలనర్సకు కాంగ్రెస్, సిపిఐ మద్దతు పలుకుతున్నాయి. అప్పలనర్సకు గిరిజన సమస్యలపై పూర్తి అవగాహన వుంది. వైసిపి ఎంపీ అభ్యర్థి తనూజా రాణి రాజకీయాలకు కొత్త కావడంతో ఆమె తన మామ శెట్టి ఫాల్గుణ సలహాలు సూచనలపై ఆధారపడి పని చేయాల్సి ఉంటుంది. తాజా పరిణామాల నేపథ్యంలో అరకు ఎంపీ నియోజకవర్గం నకిలీ గిరిజనులు, నిజమైన గిరిజనుల మధ్య పోరాటంగా కనిపిస్తోంది.

కూటమి పట్ల అప్రమత్తంగా ఉండండి

ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి

ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు

ప్రజాశక్తి-బొబ్బిలి

ఎన్నికల ముందు ప్రతిపక్షాలు గుంపుగా వచ్చి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాయని, ఆ గుంపు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు కోరారు. బొబ్బిలి మున్సిపాలిటీలోని 31వ వార్డులో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కట్టుబడి పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని చెప్పారు.

అవినీతి రహిత పాలన అందిస్తాం

ప్రజాశక్తి-భోగాపురం

అవినీతి రహిత పాలన జరగాలంటే కూటమి అధికారంలోకి రావాల్సి ఉందని జనసేన తెలగా, బలిజ, ఒంటరి, తూర్పు కాపు సంక్షేమ జెపిసి దక్షిణ భారతదేశ కన్వీనర్ దాసరి రాము అన్నారు. మంగళవారం మండలంలోని ముంజేరు సమీపంలోని మిరాకిల్ సంస్థ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలు రాష్ట్ర స్థాయిలో పార్టీ పెట్టి నడపాలంటే అంతా స్తోమత లేదని చెప్పారు. అలాంటప్పుడు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపే ఎన్‌డిఎ కూటమికి మద్దతు తెలపాలని కోరారు. గల్ఫ్ జనసేన కన్వీనర్ చందక రామదాసు మాట్లాడుతూ మాధవిని గెలిపిస్తే నెల్లిమర్ల నియోజకవర్గ సంక్షేమంతోపాటు అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే శక్తి ఆమెకు ఉందన్నారు. టిడిపి నాయకులు విక్రమ్ జగన్నాథ్ మాట్లాడుతూ వైసిపి పాలనలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కరువయ్యావన్నారు. సమావేశంలో మిరాకిల్ సంస్థ అధినేత లోకం ప్రసాద్, మట్ట అయ్యప్ప రెడ్డి, చెల్లుబోయిన నర్సింగరావు, దారపు లక్ష్మారెడ్డి, కర్రోతు శ్రీనివాసరావు, మైలపల్లి నరసింహులు, నక్కాన రమణ, బాలి అప్పలరాజు పాల్గొన్నారు.

టిడిపి నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న జనసేన అభ్యర్థి మాధవి

నెల్లిమర్ల : మండలంలోని గరికిపేట, మొయిద, కొండగుంపాం గ్రామాల్లో టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యాన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, చింతపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి తొత్తు, పొత్తు పార్టీలను ఓడించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుబ్బారావమ్మ

ప్రజాశక్తి - కురుపాం

రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపి, దాని తొత్తు, పొత్తు పార్టీలను ఓడించి ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ, అరుకు ఎంపి అభ్యర్థి పాచిపెంట అప్పలనరసను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బారావమ్మ కోరారు. సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణతో కలిసి మండలంలోని మొండెంఖల్ ల్లో జరిగే సంతలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని అడవులను బిజెపి కార్పొరేట్లకు దారతత్వం చేస్తూ, గిరిజనులకు అటవీ పంటలకు దూరం చేస్తూ హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ఆంధ్రాకు ఇస్తామన్న ప్రత్యేకహోదా మర్చి, విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయడానికి సిద్ధమవుతున్న ఈ మోడీ ప్రభుత్వానికి రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైసిపి పొత్తు, తొత్తులుగా తయారయ్యాయని అన్నారు. ఇటువంటి పార్టీలన్నింటికీ బుద్ధి చెప్పి ఇండియా కూటమిని బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకుంటేనే రానున్న రోజుల్లో యువత భవిష్యత్తు, ఆదివాసీలకు, సామాన్య ప్రజానీకం మనుగడుకు దోహదపడుతుందని అన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ

కావున సుత్తీ, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఆ పంచాయతీ పరిధిలో గల పలు గిరిజన గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు, పూడి రామ్మోహన్, మండంగి అడ్డమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : మండలంలోని దుమ్మంగి, రెల్ల, పెదకర్జ పంచాయతీల్లో సిపిఎం నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇండియా వేదిక బలపర్చిన ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలక అవినాష్, నాయకులు బి అడిత్తు, పి శంకర్రావు, ఎం నూకయ్య, పి ఈశ్వరరావు, పి శ్రీరాములు, ఎం సింగన్న, బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వీరఘట్టం : అరకు సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనరసను గెలిపించాలని సిపిఎం నాయకులు సిహెచ్ అమ్మన్నాయుడు, ఎన్ సింహాచలం కోరారు. మండలంలోని నడిమికెళ్ల, కడికళ్ల, దశమంతపురం గ్రామాల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి వాటి పరిష్కారం దిశగా కృషి దిశగా చేస్తున్న సిపిఎం అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.

చంద్రబాబును నమ్మొద్దు

మంత్రి బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి-మెరకముడిదాం

ఎన్నికల్లో గెలవడం కోసం అమలు సాధ్యం కాని హామీలిస్తున్న చంద్రబాబును నమ్మొద్దని మంత్రి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స సత్యనారాయణ ఓటర్లను కోరారు. మంగళవారం మండలంలోని మెరకముడిదాం, ఊటపల్లి, పులిగుమ్మి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మెరకముడిదాంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కుటుంబంలోని ప్రతి వ్యక్తికీ మంచి జరగాలన్నా, సంక్షేమ ప్రభుత్వం కావాలన్నా ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. మారుమూల గ్రామాలకు తాగునీరు, రోడ్డు సౌకర్యం కల్పించామని, కోట్లాది రూపాయలతో నాడు-నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఒక్క పైసా లంచం లేకుండా పథకాలు అందుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా లంచాలు దండుకున్నారని ధ్వజమెత్తారు. ప్రతి నెలా తెల్లవారే సరికి మీ గుమ్మం దగ్గరికి వచ్చి పైసా లంచం లేకుండా వాలంటీర్లు పింఛన్లు అందిస్తే దానిని కూడా రాజకీయం చేసిన చంద్రబాబునాయుడును నమ్మవద్దని తెలిపారు. 'మీకు మంచి జరిగింది అంటేనే మమ్మల్ని ఆశీర్వదించండి' అని కోరారు. కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ రాము, తాడ్డి వేణు, ఎస్ వి రమణరాజు, కోట్ల వెంకటరావు, బూర్లె నరేష్, పప్పల క్రిష్ణమూర్తి, సత్తారు జగన్ మోహనరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

దబ్బగెడ్డలో రాజన్నదొర ప్రచారం

ప్రజాశక్తి - మక్కువ

వైసిపి సాలూరు నియోజకవర్గ అభ్యర్థి పీడిక రాజన్న దొర మండలంలోని దబ్బగెడ్డ పంచాయతీ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని రాజన్న దొర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంక్షేమ పథకాన్ని కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మావుడి శ్రీనివాసరావు, ఎంపిపి మర్రి పారమ్మ, వైసిపి నాయకులు రంగు నాయుడు, స్థానిక సర్పంచ్ సేదరపు లక్ష్మీ, ఉప సర్పంచ్ రౌతు హరిసాయి, రామకృష్ణ, పి.పకీరునాయుడు, మాజీ సర్పంచ్ బి.రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాచిపెంట : ఎన్నికల ప్రచారంలో కొటికిపెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు దూసుకు పోతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గరేళ్లవలస, కోడికాళ్లవలసలో ఇంటింటికి వెళ్లి రాజన్నదొర గిరిజన గ్రామాలకు చేసిన అభివృద్ధి వివరిస్తూ మళ్లీ రాజన్న దొర విజయంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి రాజన్న దొరను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను సర్పంచ్ అప్పలనాయుడు అభ్యర్థించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న వైసిపి అభ్యర్థి రాజన్నదొర

కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - వేపాడ

మండల కేంద్రమైన వేపాడ, వల్లంపూడి గ్రామాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గేదెల తిరుపతి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు, ఎమ్‌పి అభ్యర్థి సత్యనారాయణ రెడ్డికి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రూ. 2లక్షల వరకూ రుణమాఫీ చేస్తామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ రోజుకి కనీసం రూ.400 వేతనం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గేదెల తిరుపతి

ప్రజా సంకల్పయాత్ర హామీల అమలేది?

ప్రజాశక్తి- బొబ్బిలి

గత ప్రజా సంకల్ప యాత్ర బహిరంగ సభలో ప్రజలు, కార్మికులు, రైతులకు ఇచ్చిన హామీలను ఎక్కడ అమలు చేశారని ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నారు. 2018 అక్టోబర్ 17న బొబ్బిలి బలిజిపేట రోడ్డులో వాటర్ ట్యాంక్ జంక్షన్‌లో ప్రజా సంకల్ప సభను నిర్వహించారు. అప్పట్లో మూతపడిన శ్రీలక్ష్మి శ్రీనివాస జ్యూట్ మిల్లును తెరిపిస్తామని, ఎన్‌సిఎస్ చక్కెర కర్మాగారాన్ని బాగా నడిచేలా చూసి చెరకు బకాయిలు ఇప్పిస్తామని, బొబ్బిలి, తెర్లాం మండలాల్లో తోటపల్లి కాలువపై ఎత్తుపోతల పథకాలను ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందిస్తామని హామీలు ఇచ్చారు. అప్పటిలో ఇచ్చిన హామీలలో ఎన్‌సిఎస్ ఆస్తులను అమ్మి చెరకు బకాయి బిల్లులు చెల్లించారు తప్ప మిగిలిన హామీలను అమలు చేయలేదు. దీంతో ప్రజలు గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో నేడు సిఎం జగన్మోహన్ రెడ్డి బొబ్బిలిలో ఎన్నికల సభ నిర్వహించనుండడంతో గతంలో ఇచ్చిన హామీలు సంగతి ఏంటని ప్రజలు, కార్మికులు, రైతులు ప్రశ్నిస్తున్నారు.

నేడు బొబ్బిలి రానున్న సిఎం జగన్

టిడిపి, వైసిపి హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలు

శ్రీలక్ష్మి శ్రీనివాస జ్యూట్ మిల్లు స్థలం అమ్మకం

వైసిపి అధికారంలోకి వస్తే శ్రీలక్ష్మి శ్రీనివాస జ్యూట్ మిల్లును తెరిపిస్తామని 2019 ఎన్నికలకు ముందు ప్రతిపక్ష హోదాలో బొబ్బిలిలో జరిగిన సభలో కార్మికులకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. 2019 ఎన్నికల్లో వైసిపి విజయం సాధించడంతో జ్యూట్ మిల్లును తెరిపిస్తారని కార్మిక కుటుంబాలు ఎంతో ఆశతో చూసినప్పటికి జ్యూట్ మిల్లును తెరిపించకుండా జ్యూట్ మిల్లు స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మేశారు. జ్యూట్ మిల్లు స్థలం అమ్మకాల్లో వైసిపి నేతలే కీలకపాత్ర పోషించడం గమనార్హం. జ్యూట్ మిల్లు స్థలం అమ్మేసి నాలుగున్నరేళ్లు గడిచినా కార్మికులకు చెల్లించాల్సిన పిఎఫ్ బకాయిలు చెల్లించకపోవడంతో కార్మికులకు పిఎఫ్ పెన్షన్ రావడం లేదు.

ఎన్‌సిఎస్ మూత...రోడ్డును పడ్డ కార్మికులు, చెరకు రైతులు

టిడిపి హయాంలో లచ్చయ్యపేట ఎన్‌సిఎస్ చక్కెర పరిశ్రమ యాజమాన్యం రైతులకు సక్రమంగా చెరకు బిల్లులు చెల్లించడం లేదని వైసిపి అధికారంలోకి వస్తే చక్కెర పరిశ్రమను గాడిలో పెట్టి చెరకు రైతులకు బకాయి బిల్లులు ఇప్పిస్తామని ప్రజా సంకల్ప సభలో జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చినప్పటికి ఎన్‌సిఎస్ ఆస్తులనే అమ్మి రైతులకు బకాయి బిల్లులు ఇప్పించారు తప్ప పరిశ్రమ బాగా నడిచేలా చర్యలు తీసుకోలేదు. పరిశ్రమ భూములు అమ్మకాల్లో కూడా వైసిపి నేతలు కీలకపాత్ర పోషించినట్లు అప్పట్లో విమర్శలు వచ్చాయి. ఎన్‌సిఎస్ చక్కెర పరిశ్రమ మూత పడడంతో కార్మికులు రోడ్డున పడి చెరకు రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికి ఎన్‌సిఎస్ కార్మికులకు గ్రాడ్యుటీ, పిఎఫ్ బకాయిలు, వేతనాలు, బోనస్ బకాయిలు చెల్లించలేదు. రైతులు పండించే చెరకు దళారీలు బారిన పడుతుంది.

అటకెక్కిన ఎత్తిపోతల పథకం

రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వస్తే బొబ్బిలి మండలం రాముడువలస, తెర్లాం మండలం లోచర్ల వద్ద తోటపల్లి కాలువపై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తామని వైఎస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చినప్పటికి నెరవేర్చలేదు. ఎత్తిపోతల పథకానికి జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ శంకుస్థాపన చేసినప్పటికీ నిధులు లేకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. తోటపల్లి కాలువకు బొబ్బిలి, తెర్లాం మండలాల రైతులు భూములు ఇచ్చినప్పటికీ ఆ రైతులకు సాగునీరు అందడం లేదు. రైతులు పంట పొలాలు పక్క నుంచి సాగునీరు వెళ్తున్నా అక్కడ రైతులకు అందని పరిస్థితి.

అభివృద్ధిలో టిడిపి, వైసిపి దొందూదొందే..

నియోజకవర్గ అభివృద్ధిలో టిడిపి, వైసిపి దొందూదొందేగా మారాయి. తాగునీరు, సాగునీరు అందించడంలోను, గ్రోత్ సెంటర్ అభివృద్ధి చేయడంలోనూ 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి, 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి పూర్తిగా విఫలమయ్యాయి. తాగునీరు కోసం పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వేసవిలో తాగునీరు కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంది. సాగునీటి ప్రాజెక్టులు కోసం నిధులు మంజూరు చేయకపోవడంతో రైతులకు సాగునీరు అందక రైతులు పంటలు నష్టపోతున్నారు. గ్రోత్ సెంటర్ కోసం 1150 ఎకరాల భూమి సేకరించినప్పటికీ పారిశ్రామిక అభివృద్ధి లేకపోవడంతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కడం లేదు. ఫెర్రో పరిశ్రమలు ఏర్పాటు చేసినప్పటికీ స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. దీంతో స్థానికులు జీవనోపాధి కోసం ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నేడు సిఎం జగన్మోహన్‌రెడ్డి బొబ్బిలిలో సభ పెడుతున్న నేపథ్యంలో ఈ సమస్యలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

సంధ్యారాణికి వడదెబ్బ

ప్రజాశక్తి - మక్కువ

మండలంలోని పెద్ద ఊటగడ్డ గ్రామంలో సాలూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి మంగళవారం మధ్యాహ్నం ప్రచారం చేస్తుండగా వడదెబ్బకు గురై సొమ్మసిల్లి పడి పోయారు. దీంతో వెంటనే అప్రమత్తమైన పార్టీ శ్రేణులు అర్ధాంతరంగా ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేసి చికిత్స నిమిత్తం ఆమెను సాలూరు తరలించారు.

పేదలకు అండగా ఉంటాం

సాలూరు: గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పేదలకు అండగా నిలిచిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ రెడ్డి పద్మావతి అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని సారిక పంచాయతీ పరిధిలో ఉన్న నేరళ్ళవలస, కుంబిమడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డిప్యూటీ సిఎం రాజన్నదొరను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట స్థానిక నాయకులు గొర్లె రాజారావు, సువార్త రావు వున్నారు.

కోలాటం శిక్షణ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - భోగాపురం

మండలంలోని సుందర పేట గ్రామంలో కోలాటం వేసవి శిక్షణ తరగతులను మహిళల కోసం గ్రామ ప్రజలు ఏర్పాటు చేశారు. దీన్ని ఉపాధ్యాయులు పడాల చంద్రశేఖర్ బుధవారం ప్రారంభించారు. రెండు నెలలపాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. దక్షిణ భారతదేశంలో కోలాటం అనే నృత్య ప్రక్రియ గ్రామీణ ప్రాంతంలో ఉండేదని శేఖర్ తెలిపారు. ఇప్పుడు గ్రామాల్లో జరిగే ప్రతి కార్యక్రమంలోనూ ఈ కోలాటం నిర్వహిస్తుండడం గొప్ప విషయమని అన్నారు. రామిశెట్టి వెంకన్న, గుండాల వెంకటాద్రి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైసిపిలో 26 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి- బొబ్బిలి

బాడంగి మండలం వాడాడ గ్రామానికి చెందిన 26 టిడిపి కుటుంబాలు, సర్పంచ్ పూడి సూర్యనారాయణ, పూడి కృష్ణ, మార్పిన సత్యన్నాయుడు, గొట్టాపు రామారావు ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు వైసిపి కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపునకు కృషి చేయాలని కోరారు.

డికెపట్నంలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

మండలంలోని డికెపట్నం పంచాయతీలో మంగళవారం టిడిపి అభ్యర్థి బోనెల విజయచంద్ర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంచాయతీలో గల జిల్లేడువలస, అడారి, సంధివలస, తాడంగివలస, గుడారివలస, టోంకి గ్రామాలలో చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి అబ్జర్వర్ బి.పైడిరాజు, టిడిపి సీనియర్ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బోను చంద్రమౌళి, గంటసాయిబాబు, గురజాన లక్ష్మణరావు, రేగు చంద్రశేఖరరావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండవాడలో టిడిపి ఎన్నికల ప్రచారం

గుమ్మలక్ష్మీపురం: కురుపాం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరి తన పుట్టిన గ్రామమైన కొండవాడలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను గెలిచాక గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. లక్కగూడ, పులిగూడ, సదునుగూడ, వత్తాడ, కొండవాడ, పప్పంగి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి బిడ్డిక పద్మావతి, మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, టిడిపి సీనియర్ నాయకులు కడ్రక కళావతి, మండంగి భూషణ, జనసేన సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలు

ప్రజాశక్తి-నెల్లిమర్ల

స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని హెచ్‌ఎం కె.సూర్యనారాయణ కోరారు. 2024-25 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశానికి అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. వివరాలకు 79891 68622 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

సిఎం సభకు పక్కాగా ఏర్పాట్లు

ప్రజాశక్తి- బొబ్బిలి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సభ ఏర్పాట్లను వైసిపి ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. బలిజిపేట రోడ్డు ఉత్తరదేవిడి వద్ద ఎన్నికల సభ నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు సభ ప్రారంభం కానుంది. రాజా కళాశాల మైదానం పక్కనున్న ఖాళీ స్థలంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. పట్టణానికి భారీగా పోలీస్ బలగాలు చేరుకున్నాయి. పట్టణం పోలీసు నిఘాలో ఉంది.

స్ట్రాంగ్‌రూమ్ పరిశీలన

ప్రజాశక్తి - గజపతినగరం

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల స్ట్రాంగ్ రూమ్‌లను, మద్రివలస 60, మరుపల్లి 70, 71, 72 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారి హనీష్ చంద్ర ఐఎఎస్ మంగళవారం పరిశీలించారు. మరిన్ని పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వీరితోపాటు రిటర్నింగ్ అధికారి ఎన్.సూర్యకళ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్

తెర్లాం: మండలంలోని ఉద్దవోలు, సుందరాడ, లోచర్ల పోలింగ్ కేంద్రాలను మంగళవారం తహశీల్దార్ బి. రాజ్యలక్ష్మి పరిశీలించారు. పనిలో ఏ విధమైన అలసత్వం వహించినా పోలింగ్ కేంద్రాల్లో అసౌకర్యాలు జరిగినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. వీరితోపాటు బిఎల్‌ఒలు, విఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశ్రీ జయంతి

ప్రజాశక్తి-బొబ్బిలి

మహాకవి శ్రీశ్రీ జయంతిని వాసు జూనియర్ కళాశాలలో మంగళవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీశ్రీ చిత్రపటానికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి, గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షులు ఎస్.వి.రమణమూర్తి, వనమిత్ర అధ్యక్షులు కె.కృష్ణదాసు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీశ్రీ సేవలను వారంతా కొనియాడారు.

కమ్యూనికేషన్ స్కిల్స్‌తో ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-శృంగవరపుకోట

యువత ఉద్యోగం పొందాలంటే టెక్నికల్ స్కిల్స్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా ఉండాలని స్కిల్ హబ్ కోఆర్డినేటర్ జి.ఈరన్న అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్కిల్‌హబ్‌లో కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్‌పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ డాక్టర్ వి.సుధీర్ మాట్లాడుతూ కమ్యూనికేషన్స్ ఏ విధంగా మెరుగు పరుచుకోవాలో విద్యార్థులకు కొన్ని చిట్కాలు చెప్పారు. అందులో మొదటిది వినడం నేర్చుకోవాలి, మాట్లాడుతున్నప్పుడైనా, రాసినప్పుడైనా మీరిచ్చే సందేశం సులభంగా అర్థమయ్యేలా ఉండాలని సూచించారు. సరళమైన భాషను వాడాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.కేశవరావు, వైస్ ప్రిన్సిపల్ కె.వాసుదేవరావు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ కె.భాస్కరరావు, అధ్యాపకులు షేక్ వలిఖాన్, ఆర్.శ్రీలక్ష్మి, కె.అప్పలరాజు, పి.భాస్కరరావు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక

ప్రజాశక్తి-గరివిడి

స్థానిక ఎస్‌డిఎస్ అటానమస్ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విభాగంలో చదువుతున్న రేణుక కళ్యాణి జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైంది. 84 కేజీల పవర్ లిఫ్టింగ్ విభాగంలో ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో బంగారు పతకం సాధించింది. ఈ నెల 18న జరిగే అంతర విశ్వవిద్యాలయ పోటీల్లో ఆంధ్రా యూనివర్సిటీ తరపున ప్రాతినిధ్యం వహించనుంది. రేణుకను కళాశాల సెక్రటరీ బి.రవి, హెచ్ఒడి డాక్టర్ బాల భారతి, ఫిజికల్ డైరెక్టర్ బట్టని శ్రీను అభినందించారు.

రోడ్లపై నిర్మాణ సామగ్రి వేస్తే చర్యలు

ప్రజాశక్తి-బొబ్బిలి

రోడ్లపై నిర్మాణ సామగ్రి వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని జెండావీధి, అంట్యాకులవీధిలో పారిశుధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగేలా రోడ్లపై నిర్మాణ సామగ్రి వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డుపై వేసిన సామగ్రి వెనువెంటనే తరలించాలని ఆదేశించారు. లేకుంటే జరిమానా విధించాలన్నారు. ఆమెతో శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

ఖైదీలతో మాట్లాడుతున్న జడ్జి అరుణశ్రీ

సత్ప్రవర్తనతోనే భవిష్యత్తు

ప్రజాశక్తి- బొబ్బిలి

సత్ప్రవర్తనతో మంచి భవిష్యత్తు ఉంటుందని సీనియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణశ్రీ అన్నారు. స్థానిక సబ్‌జైలును మంగళవారం జడ్జి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. తెలిసీ తెలియక చేసిన తప్పులను తెలుసుకుని మంచి ప్రవర్తనతో ముందుకు వెళ్లాలన్నారు. సత్ప్రవర్తనతో ముందుకు వెళ్తేనే పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించగలమని చెప్పారు. రిమాండ్ ఖైదీలకు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. ఆమెతో సబ్ జైల్ సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల్లో పక్కాగా లెక్కలుండాలి

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు తమ లెక్కలు పక్కాగా నిర్వహించాలని పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు గుర్ కరణ్ సింగ్ అన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులతో కలెక్టరేట్‌లో మంగళ వారం వ్యయ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు, వ్యయ రిజిస్టర్లు అందించడం జరిగిందని, వీటిలో రోజువారీ జరిగే ప్రతి ఖర్చును పొందుపర్చాలని అన్నారు. వ్యయ రిజిస్టర్లకు అనుబంధంగా ఎన్నికల వ్యయ విభాగం ప్రతి అభ్యర్థి ఖర్చులను పరిశీలించి షాడో రిజిస్టర్లో నమోదు చేస్తుందని చెప్పారు. ఈ రెండు రిజిస్టర్లలో అంశాలు సరిపోలాలని పేర్కొన్నారు. వ్యయ రిజిస్టలను ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విధిగా నిర్దేశిత నమూనాలో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. వ్యయ రిజిస్టర్ నిర్వహించక పోవడం, లెక్కలు చూపక పోవడం వల్ల సెక్షన్ 10-ఎ కింద అనర్హులయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. వ్యయ రిజిస్టర్ నిర్వహణకు అవగాహన కలిగిన వ్యక్తిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి అంశాన్ని తీవ్రంగా పరిగణించి పొందుపర్చాలని, ఎన్నికల వీడియో వ్యూయింగ్ బృందాలు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తుందని అన్నారు. ఎన్నికల కోసం మాత్రమే ప్రారంభించిన ప్రత్యేక బ్యాంక్ ఖాతా నుంచి వ్యయం చేయాలని, రూ.10వేలు కంటే ఎక్కువ ఖర్చుకు విధిగా చెక్కు రూపంలో చెల్లించాలని ఆయన చెప్పారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ కూడా ఖర్చులో జమవుతుందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, ఇన్‌ఛార్జ్ డిఆర్‌ఒ జి.కేశవ నాయుడు, సమన్వయ అధికారి కె.రాబర్ట్ పాల్, వ్యయ విభాగం నోడల్ అధికారి పి శ్రీరామ మూర్తి, ఆర్ రమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయానికి సంబంధించిన వ్యయ రిజిస్టర్లను పరిశీలన చేయించుకోవాలని అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు రమాకాంత్ ప్రధాన్ అన్నారు. మంగళవారం ఆయన పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, వ్యయ పరిశీలన బృందాలతో ఆర్వో శుభం బన్సల్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యయ రిజిస్టర్లలో అభ్యర్థి ఖర్చుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని అన్నారు. మే 2, 6, 11 తేదీల్లో వ్యయ రిజిస్టర్ల పరిశీలన ఉంటుందని, ఆ రోజుల్లో తప్పనిసరిగా పరిశీలన చేయించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో పార్టీల ప్రతినిధులు, వ్యయ పరిశీలన బందాలు తదితరులు పాల్గొన్నారు.

సాలూరు: ఎన్నికల ఖర్చుపై పోటీలో ఉన్న రాజకీయ పార్టీల అభ్యర్థులు, నిఘా బృందాలు అప్రమత్తంగా ఉండాలని అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు రమాకాంత్ ప్రధాన్, ఆర్వో విష్ణు చరణ్ కోరారు. స్థానిక ఆర్వో కార్యాలయంలో ఎఇఒ టీం, వివిటి టీం, పార్టీ అభ్యర్థుల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ఎన్నికల వ్యయం వుండాలని సూచించారు. అభ్యర్థుల ఖర్చులను నిఘా బందాలు పరిశీలించాలని కోరారు.అనంతరం ఆర్వో విష్ణు చరణ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నిర్వహించిన సెక్టార్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.



శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సంజీవనాయుడు

ఘనంగా శ్రీశ్రీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - బలిజిపేట

మండలంలోని పెదపెంకిలో మంగళవారం శ్రీరంగం శ్రీనివాసరావు జయంతి వేడుకలు నేతాజీ గ్రంథాలయ వ్యవస్థాపకులు, యూత్ లీడర్ ఈర్ల సంజీవనాయుడు ఆధ్వర్యంలో తమ పెద్దలు, యువత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సంజీవనాయుడు మాట్లాడుతూ శ్రీశ్రీకి సమయస్ఫూర్తి ఎక్కువని సందర్భాన్ని బట్టి సమయాన్ని బట్టి సమయస్ఫూర్తి ప్రదర్శించే వారిని అన్నారు. ఆయన జీవిత శైలి, మానవ శైలికి భిన్నంగా ఉండేదని, చిన్న వయస్సు మొదలుకొని వృద్ధుల వరకు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవడంలో అనేక కోణాలు అనుభవాలు ఆయనలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కూర్మరాజుపేట విద్యుత్ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - సాలూరు

మండలంలోని కూర్మరాజుపేటలో విద్యుత్ సమస్యను అధికారులు పరిష్కరించారు. విద్యుత్ ఎడిఇ రంగారావు ఆదేశాల మేరకు సిబ్బంది గ్రామానికి విద్యుత్ సరఫరాను పట్టణ సబ్‌స్టేషన్ నుంచి పునరుద్ధరించారు. ఇంతవరకు మామిడిపల్లి సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరగడం, తరచూ అంతరాయం కలగడంతో గ్రామంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర ఆటంకం ఏర్పడేది. దీనివల్ల తాగునీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. గ్రామస్తుల ఆందోళన మేరకు విద్యుత్ అధికారులు ఎప్పటిలాగే పట్టణ సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

బాబును ప్రజలు నమ్మరు : రాజన్నదొర

ప్రజాశక్తి - సాలూరు

రాష్ట్రంలో ప్రతి ఇంటికి కిలో బంగారం ఇస్తామని హామీ ఇచ్చినా చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మే స్థితిలో లేరని డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర అన్నారు. మంగళవారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కాని హామీ లిచ్చి ప్రజల్ని మోసగించడం టిడిపికి అలవాటుగా మారిందని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో టిడిపి ఎప్పుడూ ఇచ్చిన హామీలను అమలు చేసిన దాఖలాల్లేవ న్నారు. 2014 ఎన్నికల ముందు టిడిపి మేనిఫెస్టోలో 600 హామీలను ఇచ్చిందని తెలిపారు. వీటిలో ప్రధానమైన హామీలు రైతులు, మహిళలకు రుణమాఫీ అమలు చేయలేదని చెప్పారు. రైతులు, మహిళలను నిలువునా మోసగించిన ఘనత చంద్రబాబు దేనన్నారు. అలాంటి టిడిపి తో జనసేన బిజెపి లు కలిసి పోటీ చేసినా ప్రజలు నమ్మబోరని చెప్పారు. వాలంటీర్లను మొదట్లో టిడిపి, జనసేన నాయకులు నానా దుర్భాషలాడారని, ఇప్పుడు అదే వ్యవస్థను కొనసాగిస్తామని, వారికి రూ.10వేలు జీతం చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు ద్వంద్వ నీతికి ఇవన్నీ అద్దం పడుతున్నా యన్నారు. బాబు మోసపూరిత చరిత్ర ప్రజలందరికీ తెలుసునని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో మరోసారి వైసిపి ప్రభుత్వం ఏర్పాటవుతుందని డిప్యూటీ సీఎం రాజన్నదొర ధీమా వ్యక్తం చేశారు.



డిఎంహెచ్ఒ దంపతులను సన్మానిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

వృత్తికి వన్నెతెచ్చిన జగన్నాథం : కలెక్టర్

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

వృత్తిని బాధ్యతగా నిర్వహించి ఉద్యోగానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు వన్నె తెచ్చారని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా ఉద్యోగ విరమణ చేసిన జగన్నాథరావుకు లయన్స్ క్లబ్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు సభ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ నిశాంత్ కుమార్ జగన్నాథరావును సత్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనేక కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. జగన్నాథ రావు అనుభవం, వత్తి పట్ల అంకిత భావం యువతరం స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మంచి సేవలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాథ రావు మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణలో జిల్లా కలెక్టర్ మంచి సహకారం అందించారన్నారు. కుటుంబ సభ్యుల సహకారం, అధికారులు, సిబ్బంది తోడ్పాటు లభించిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య శాఖ ఆర్‌డి డాక్టర్ రామగిడ్డయ్య, డిహెచ్‌ఎస్‌ఒ డాక్టర్ బి.వాగ్దేవి, మలేరియా జోనల్ అధికారి శాంతిప్రభ, కెజిహెచ్ ఆర్ఎంఒ ధవళ భాస్కరరావు, ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ అధికారులు డాక్టర్ కొయ్యాన అప్పారావు, ప్రకాష్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి డా ఎంవిఆర్ కష్ణాజీ, విశ్రాంత డిఎంహెచ్ఒ డా ఎస్.తిరుపతిరావు, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ యాళ్ల వివేక్, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఎం శ్రీరాములు, కర్షక మహర్షి ఆసుపత్రి వ్యవస్థాపకులు.డి రామ్మోహన్ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఒ లు, ప్రోగ్రాం అధికారులు ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు జివి ఆర్ ఎస్ కిషోర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇవిఎంలపై అవగాహన ఉండాలి : ఆర్‌ఒ

ప్రజాశక్తి - సీతంపేట

ఇవిఎం యంత్రాలు, వాటి పనితీరుపై పూర్తి అవగాహన ఉండాలని పాలకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్ అన్నారు. మంగళవారం పాలకొండ నియోజకవర్గంలోని సెక్టార్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ ఇవిఎంల కమీషనింగ్ చేసి, ఓటింగ్‌కు సిద్ధం చేయడంలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు. కావున శిక్షణలో అన్ని అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనీలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పొందని వారికి ఎన్నికల బాధ్యతలు వద్దు

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

ఒక్కసారి కూడా ఎన్నికల శిక్షణ పొందని వారిని ఎపిఒలుగా ఎన్నికల బాధ్యతలు ఇవ్వడం నిలిపివేయాలని, వీరికి ఇతర విధులు అప్పగించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టిరమేష్, ఎస్.మురళీమోహన్‌రావులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం పంపిణీ చేసిన ఎన్నికల విధుల ఉత్తర్వుల్లో జూనియర్లను, 2021లో ఉద్యోగాల్లో చేరిన వారికి కూడా ఎపిఒలు, పిఒలు బాధ్యతలు అప్పగించారని, వీటిని అధికారులు వెంటనే సరిచేయాలని కోరారు. ఈ పరిస్థితి వీరఘట్టం, కొమరాడ, గరుగుబిల్లి, మక్కువ, సీతంపేట, మండలాల్లో ఉందన్నారు. కావున అధికారులు పరిశీలించి వీటిని సరిచేయాలని కోరారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, అందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలనిఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు.జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు మార్చి మాసాంతపు నేర సమీక్షా సమావేశం ఆయన నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సమీక్షించి, అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ముందుగా సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆ ప్రాంతాలను సెక్టార్ల ప్రకారం విభజించి ప్రత్యేక అధికారులను నియమించి, అక్కడ అనుసరించాల్సిన కార్యాచరణ గురించి, ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు కోసం ముందుగా కార్యాచరణలను రూపొందించుకోవాలని, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్లను వెంటనే బైండోవర్ చేసి, వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు సమస్యాత్మక గ్రామాలు, అతి సమస్యత్మక గ్రామాలను సందర్శించి నిఘా పెడుతూ ముందస్తు సమాచారం సేకరించాలని. పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను అధికారులు సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నిఘా ఉంచుతూ ఎప్పటికప్పుడు ఆర్‌ఒపి నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను ఎస్‌పి అందజేశారు. సమావేశంలో ఎఎస్‌పిలు ఒ.దిలీప్ కిరణ్, సునీల్ షరోన్, డిఎస్‌పిలు ఎస్ఆర్ హర్షిత, జివి కృష్ణారావు, జి.మురళీధర్, వెంకట అప్పారావు, అజీజ్, పలువురు సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి

కురుపాం : ఉపాధి హామీ కూలీలకు మౌలిక వసతులు కల్పించి ఎండ వేడి నుంచి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు అధికారులకు డిమాండ్ చేశారు. మండలంలోని మంగళవారం మొండెంఖల్, పెదగొత్తిలి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల వద్దకు వెళ్లి కూలీల ఇబ్బందులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండే ఎండలో కనీసం నిలువ నీడు లేకుండా కూలీలు పనిచేస్తుంటే ప్రభుత్వానికి గానీ, అధికారులకు గానీ చీమకుట్టినట్టైనా లేదని అన్నారు. ఇప్పటికైనా పని ప్రదేశాల్లో కనీస మౌలిక వసతుల కల్పించి వేసవి అలవెన్స్‌తో రోజు కూలి రూ.600 పడేటట్లు చూడాలని అధికారులను కోరుతున్నట్లు తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

వైద్య ఆరోగ్యశాఖ జోనల్ మేనేజర్ శాంతిప్రభ మంగళవారం పార్వతీపురం మండలం బందలుప్పి పిహెచ్‌సిని ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా రికార్డులను, మందుల నిల్వలను, ల్యాబ్, వార్డులను పరిశీలించారు. అనంతరం అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందితున్న సేవలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలందించాలని, గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారు, వయోవృద్ధులు వారి ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారికి కావాల్సిన రక్త పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ తిరుమల ప్రసాద్, ఇఒ తిరుపతి, శ్రీరాములు, సూపర్‌వైజర్ జయగౌడ్, నాగమ్మ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ముగిసిన బార్ అసోసియేషన్ ఎన్నికలు

పాలకొండ : స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎర్రాపాత్రుని సత్యనారాయణ ఎన్నిక అయ్యారు. మంగళవారం సీనియర్ న్యాయవాది ఉత్తరావిల్లి మురళీమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో కె.వెంకటరమణ ఉపాధ్యక్షులుగా, పల్లా మునుస్వామి కార్యదర్శిగా, వెంకటేశ్వరరావు జాయింట్ కార్యదర్శిగా, మరిచర్ల జగన్మోహన్ కోశాధికారిగా నియమితులయ్యారు.

2న పాలకొండలో వారాహి యాత్ర

ప్రజాశక్తి - వీరఘట్టం

పాలకొండ మండలంలో ఈనెల 2న జనసేన అధినేత కొణిదల పవన్ కల్యాణ్ చేపట్టనున్న వారాహి విజయ యాత్రను విజయవంతం చేయాలని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి వజ్రగడ రవికుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం నడుకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మే 2న మధ్యాహ్నం 3 గంటలకు పాలకొండ మండలం రాజుపేట గ్రామ జంక్షన్ వద్ద వారాహి యాత్ర బయలుదేరి ప్రధాన రహదారి మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు కొనసాగుతుందన్నారు. అక్కడ నుంచి వడమ జంక్షన్ వరకు పర్యటిస్తారని ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో నాయకులు బీపీ నాయుడు, ఎం.పుండరీకం, ఆర్.గోవింద నాయుడు, ఎం.చందు తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి అదితిగజపతి

మన ఇల్లు మన పేరిట ఉండాలంటే జగన్ పోవాలి

ప్రజాశక్తి-విజయనగరం కోట

మన ఇల్లు మన పేరు మీద ఉండాలంటే జగన్ పోవాలి.. బాబు రావాలని విజయనగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. మంగళవారం వేణుగోపాల పురం, హనుమాన్ నగర్ రాజుల పేట, సిద్ధి వినాయక్ నగర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు వంటివని,అందుకే తాజా మేనిఫోస్టోలో అనేక సంక్షేమ పథకాలను ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు రాష్ట్ర బీసీ నాయకులు వేచలపు శ్రీనివాసరావు, అవనాపు విజయ్ పిల్లా విజయ్ కుమార్, గాడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నుంచి పలువురు టిడిపిలో చేరిక

వైసిపికి చెందిన పలువురు మంగళవారం టిడిపిలో చేరారు. 15వ డివిజన్‌కు చెందిన దున్న రాంబాబు, దండు హరి, పోతాబత్తుల వెంకటరావు, గండు శ్రీనివాసరావు తో పాటు 50 కుటుంబాలు , 49వ డివిజన్ కు చెందిన భవిరి నాగభూషణ్, తలే రామకష్ణ, బుద్ధా నాగరాజు, తోలాపు బాలకృష్ణ గారితో పాటు 50 కుటుంబాలు వారు మొత్తం 100 కుటుంబాలు టిడిపి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమక్షంలో టిడిపిలో చేరారు.

ప్రొఫెసర్ పుష్పలతకు డాక్టరేట్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జెఎన్‌టియులో ఇసిఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పి.పుష్పలతకు యూనివర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ రీచేర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అడ్మిషన్ ఆధ్వర్యంలో 'విఎల్ఎస్ఐ ఇంప్లిమెంటేషన్ అండ్ ఆప్టిమైజేషన్, ఇమేజేషన్ ఆఫ్ ఫాస్ట్ ఎఫ్ఐఆర్ డిజిటల్ ఫిల్టర్ స్ట్రక్చర్స్ ఫర్ ఇసిజి అనే అంశానికి సంబంధించి చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి జయసుమ డాక్టరేట్ పత్రాన్ని పుష్పలతకు అందజేశారు. వైస్‌ఛాన్సిలర్ కె.వెంకటసుబ్బయ్య, ప్రొఫెసర్లు అభినందించారు.

ఉన్నతశ్రేణి మృదంగ విద్వాంసులుగా రవి

ప్రజాశక్తి-విజయనగరం కోట

నగరానికి చెందిన ప్రముఖ మృదంగ విద్వాంసుడు డాక్టర్ మండపాక రవి ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం నుంచి మృదంగం విభాగంలో ఉన్నత శ్రేణి (టాప్ గ్రేడ్) విద్వాంసునిగా ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా విశాఖపట్నం ఆకాశవాణి కేంద్ర సంచాలకులు పి.వి.రాంగోపాల్ ఆయనకు ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చి అభినందించారు. డాక్టర్ మండపాక రవి ప్రస్తుతం రోటరీ క్లబ్ విజయనగరం కమ్యూనిటీ ప్రాజెక్టులో భాగంగా ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సొసైటీ ద్వారా నడుపుతున్న రోటరీ దశిగి పేరాజు మ్యూజిక్ అకాడమీకి ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్నారు. 1958లో స్థాపించిన ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్‌కు గత 12ఏళ్లగా కార్యదర్శిగా ఉంటూ విజయనగర సంగీత వైభవానికి తన వంతు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పురప్రముఖులు, సంగీత విద్వాంసులు, కళాభిమానులు అభినందనలు తెలిపారు.

ప్రవర్తనా నియమావళిని పాటించాల్సిందే

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి అన్నారు. ఎన్నికల ప్రక్రియ, నియమ నిబంధనలను, ఎన్నికల కోడ్‌పై అభ్యర్థులకు, వారి ప్రతినిధులకు కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు, ఎన్నికల సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా, వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రంజన్, ఆనంద్ కుమార్, ఆకాష్‌దీప్ పాల్గొని అభ్యర్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, అభ్యర్థులు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ రోజు నుంచి మే 7 వరకు ఇంటింటికీ ఓటర్ స్లిప్పుల పంపిణీని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ స్లిప్పులతో పాటు ఓటరు గైడ్లను కూడా అందజేస్తారని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎటువంటి పార్టీ గుర్తు గానీ, రంగు, పేరు లేకుండా మాత్రమే అనధికారికంగా ఓటరు స్లిప్పులను పంచుకోవచ్చునని సూచించారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపల ఎక్కడా పార్టీ బూత్‌లను ఏర్పాటు చేయకూడదన్నారు. ఓటర్లను పోలింగ్ కేంద్రానికి తరలించడానికి వాహనాలను ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. అంధులకోసం బ్రెయిలీలో కూడా నమూనా బ్యాలెట్ పత్రాలను పోలింగ్ బూత్‌లవద్ద ఉంచుతామన్నారు. పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్, ఆబ్‌సెంటీ ఓటింగ్ ప్రక్రియలను వివరించారు. హోం ఓటింగ్‌కి ఇంటింటికీ వెళ్లేటప్పుడు అభ్యర్థుల ఏజెంట్లను కూడా అనుమతిస్తామని తెలిపారు. పోలింగ్ ఏజెంట్స్ తమతోపాటు తప్పనిసరిగా ఎపిక్ కార్డులను తీసుకురావాలని స్పష్టం చేశారు. మే 11వ తేదీ సాయంత్రం నుంచీ నిబంధనలు మరింత కఠినంగా ఉంటాయని, ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు చేయబడుతుందని, ఇతర నియోజకవర్గాలకు చెందిన వ్యక్తులు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ మాట్లాడుతూ, జిల్లాలో స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఏమైనా ఫిర్యాదులుంటే ఆర్ఓలకు గానీ లేదా నేరుగా తమకు గానీ ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. అభ్యర్థుల సందేహాలను నివత్తి చేశారు. అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన నియమ నిబంధనలను వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రంజన్, ఆనంద్ కుమార్, ఆకాష్‌దీప్ వివరించారు. అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థులు రూ.40 లక్షలు, పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులు రూ.95 లక్షలు వరకు ఖర్చు చేయవచ్చునని తెలిపారు. పోటీ చేసే ప్రతీ అభ్యర్థి తమ ఎన్నికల ఖర్చు వివరాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ట్రైనింగ్స్ నోడల్ ఆఫీసర్ సుధాకరరావు, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

శివానందకుమార్ సేవలు వెలకట్టలేనివి

ప్రజాశక్తి-విశాఖపట్నం

గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య శాఖలో ఎస్ఇగా కెవి శివానందకుమార్ అందించిన సేవలు వెలకట్టలేనివని పలువురు వక్తలు కొనియాడారు. ప్రజలకు మంచి జరుగుతుందంటే ఎంత కష్టమైనా, ఆ పనియ్యే వరకు విశ్రమించే వారు కాదని అన్నారు. శివానందకుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగా మంగళవారం విశాఖ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఉద్యోగ విరమణ సభలో విశాఖ జిల్లా పరిషత్ సిఇఒ పోలినాయుడు, డిపిఒ శ్రీనివాసరావు మాట్లాడారు. శివానందకుమార్‌తో తమకు తక్కువ కాలమే సావాసం ఉన్నప్పటికి ఆయన వద్ద చాలా నేర్చుకున్నామని అన్నారు. పని పట్ల నిబద్ధత తో ముందుకు వెళ్తారని, అయన శేష జీవితం కూడా సుఖ సంతోషలతో సాగాలని కోరారు. విజయనగరం గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇ బి.ఉమాశంకర్ మాట్లాడుతూ శివానందకుమార్ ఏ పనినైన అంకిత భావం, నిబద్ధతతో చేసేవారని, ఆయన నమ్ముకున్న సిద్ధాంతాన్ని ఎక్కడా విడిచిపెట్టకుండా విధులు నిర్వహించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు.

శివానందకుమార్ దంపతులను సన్మానిస్తున్న అధికారులు

ప్రజలకు మంచి జరుగుతుందంటే ఆ పని పూర్తయ్యే వరకు విడిచి పెట్టేవారుకాదని అన్నారు. ఆయన పనిచేసిన ప్రతి ప్రాంతంలోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ఈసందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇలు, పిఆర్ ఇఇ లు, డిఇలు శివానంద్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం శివానంద కుమార్ దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం శివానంద్ మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితం అందరి సహాయ సహకారాలతో విజయవంతంగా ముగిసిందన్నారు. ఈ సందర్భంగా అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆ శాఖ ఇంజినీరింగ్ సంఘం రాష్ట్ర కోశాధికారి ఎం. తిరుపతి నాయుడు, విశాఖ జిల్లా నాయకులు మధుకర్, అనూష, రమ్య తదితరులు శివానందకుమార్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళా ఓటర్లే అధికం

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

పార్వతీపురం మన్యం జిల్లాలో మహిళా ఓటర్లదే అధికం. ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఓటరు జాబితాను చూస్తే జిల్లాలో మొత్తం 7,83,440 ఓటర్లు ఉండగా అందులో మహిళలే 4,00,779 మంది. పురుషులు 3,82,589 మంది, ఇతరులు 72 ఉన్నారు. గత జనవరిలో జిల్లాలో మొత్తం 7,75,598మంది ఓటర్లు ఉండేవారు. ప్రభుత్వం ఇచ్చిన ఓటరు నమోదు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ఓటర్లుకొత్తగా 7842 మంది నమోదు చేసుకున్నారు. కొత్తగా విడుదలైన ఓటర్ల జాబితా ప్రకారం పాలకొండ నియోజకవర్గంలో 1,95,020 గాను పురుషులు 94,969, మహిళలు 1,00,036, ఇతరులు15మంది ఓటర్లు ఉన్నారు. కురుపాంలో 194114మంది ఓటర్లకు గానూ పురుషులు 94,336, మహిళలు 99,736మంది, ఇతరులు42మంది ఓటర్లు ఉన్నారు. పార్వతీపురంలో 1,89,817మంది ఓటర్లకు గానూ పురుషులు 93,514, మహిళలు 96,292, ఇతరులు 11మంది ఓటర్లు ఉన్నారు. సాలూరులో 2,04,489 మంది ఓటర్లకు గానూ 99,770మంది, మహిళలు 1,04,715మంది, ఇతరులు నలుగురు ఓటర్లు ఉన్నారు. జిల్లాలో అత్యధికంగా సాలూరు నియోజకవర్గంలో ఓటర్లు నమోదు కాగా, అత్యల్పంగా పార్వతీపురం నియోజకవర్గంలో నమోదయ్యారు. అయితే అన్ని నియోజక వర్గాల్లోనూ మహిళలే అధికంగా ఉండడం విశేషం.